క్లుప్తంగా

సీఎం సహాయ నిధికి విరాళం



సీఎం చంద్రబాబుకు రూ.8 లక్షల డీడీని అందజేస్తున్న సంఘ రాష్ట్ర ప్రతినిధులు

సామర్లకోట: తుఫాన్ బాధితులను ఆదుకోవడానికి తమ వంతు సాయంగా రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం తరఫున రూ.8 లక్షలు విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేసినట్లు సంఘ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఎం సీతాపతిరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని దస్తావేజు లేఖర్లు అంతా కలిసి సమకూర్చిన ఈ విరాళాన్ని సీఎం సహాయ నిధికి డీడీ రూపంలో అందజేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ సుబ్బారావు, గౌరవ అధ్యక్షుడు జీఎస్‌వీ సుబ్బారావు, సలహాదారుడు బీజే ప్రసాద్, కోశాధికారి ఏ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదె రవికుమార్‌లు పాల్గొన్నారు. విరాళాలు అందజేసిన లేఖర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గౌరీదేవి ఉత్సవాలు ప్రారంభం

కొత్తపల్లి: స్థానిక బీటు వీధిలో బుధవారం గౌరీదేవీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పొలాల నుంచి వరిదుబ్బును ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యుడు కె.వీరభద్రరావు మాట్లాడుతూ వరిదుబ్బును గౌరీ దేవిగా భావించి గ్రామంలో ఊరేగింపు అనంతరం ప్రతిష్ఠిస్తామన్నారు. 31 రోజుల పాటు గౌరీదేవీకి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. కార్తిక పౌర్ణమికి మూడు రోజుల ముందు గౌరీశంకరుడిగా భావించే నందీశ్వరుని ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

కాపర్ చోరులు.. కర్షకులే బాధితులు..

- ముఠాలుగా ఏర్పడి పంట పొలాల్లో యథేచ్ఛగా చోరీలు
- విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగ అపహరణ
- ప్రాణాంతకమని తెలిసినా బరి తెగింపు

నియోజకవర్గంలో ఇటీవల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగితీగ చోరీలు పెరుగుతున్నాయి. గత నాలుగు నెలల వ్యవధిలో గుర్తు తెలియని వ్యక్తులు పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లకు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించి అందులో రాగి వైరును అపహరిస్తున్నారు. దీంతో విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు రైతుల పొలాలకు నీరు అందని పరిస్థితి నెలకొంది. దీనిపై అధికారులు, పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.



ఆర్‌బీపట్నం పంట పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్‌ను చోరీ చేసిన దృశ్యం(ఫైల్)

పెద్దాపురం: ఇటీవల పెద్దాపురం మండలంలో రాయభూపాలపట్నం గ్రామంలోని పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌లోని విలువైన రాగితీగ చోరీకి గురైంది. గత నాలుగు నెలల వ్యవధిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించి అందులో రాగి వైరును అపహరించుకుపోయారు. ఇదే ఘటన గత ఆరు నెలల కిందట గండేపల్లి మండలంలోనూ చోటు చేసుకుంది. ఇక్కడ ఐదు ట్రాన్స్‌ఫార్మర్లల్లో రాగి తీగను దొంగలించారు. దీనిపై పోలీసులకు సైతం ఫిర్యాదు అందింది.

ఇటీవల పెద్దాపురం మండల పరిధిలోని మెట్ట గ్రామంలో పలు చోట్ల పంట పొలాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ చోరీకి గురవుతున్నాయి. ఏటా రబీలో పంట పొలాలకు నీరందించేందుకు రైతులు మోటార్లను అమర్చుకుంటారు. అర్ధరాత్రి పొలాల్లో దొంగలు చొరబడి వాటిని అపహరిస్తున్నారు. విద్యుత్ వైర్లను తొలగించి అందులో కాపర్ (రాగి) దొంగిలించి విక్రయిస్తున్నారు. చీకటిలో విద్యుత్ వైర్లను కట్ చేయడం ప్రాణాంతకమని తెలిసినా వెనక్కి తగ్గడం లేదు. ప్రస్తుతం వ్యవసాయానికి ఏడు గంటలు మాత్రమే సరఫరా ఉంటుంది. అది కూడా రెండు విడతలుగా అందిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో విద్యుత్, రైతులు లేని సమయాల్లోనే దొంగలు చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ఇటువంటి చోరీలు జరుగుతున్నా కొన్ని మాత్రమే వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా దుండగులు పంట పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్ చేస్తున్నారు. ఒక్కో ట్రాన్స్‌ఫారంలో దాదాపుగా 14 కిలోల కాపర్ వస్తుంది. మార్కెట్‌లో కిలో కాపర్ ధర రూ.2500లు పలుకుతోంది. దీంతో ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ చోరీ చేస్తే రూ.30 వేలకు పైగా సొమ్ము చేసుకోవచ్చని దొంగలు భావిస్తున్నట్లు తెలిస్తోంది. ఈ కాపర్‌ను బరంపురం, కటక్, జైపూర్ వంటి ప్రాంతాలకు తీసుకువెళ్లి విక్రయిస్తున్నట్లు సమాచారం. దొంగల ముఠా నుంచి కాపర్ కొనుగోలు చేసే వరకు ఒక ముఠా నడుస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ట్రాన్స్‌ఫార్మర్లు చోరీ జరిగితే సాగునీటి ఇబ్బందులతో పాటు తమపై అదనపు భారం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీస్ శాఖ దృష్టి సారించిన దాఖలాల్లేవని ఇప్పటికైనా దొంగల ముఠాను పట్టుకోవడానికి కృషి చేయాలని మెట్ట రైతాంగం కోరుతోంది.

ప్రమాదాలకు అవకాశం



పొలాల్లో వ్యవసాయ బోర్లకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు తొలగించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో కొత్తది అమర్చేసరికి చాలా సమయం పడుతుంది. ఇంతలో పంటలు పూర్తిగా ఎండి పోతున్నాయి. విద్యుత్ వైర్లు కత్తిరించడంతో చాలా చోట్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ల చోరీకి పాల్పడుతున్న వారిని పోలీసులు అరెస్టు చేయాలి.

– నల్లల గోవిందు, రైతు, కట్టమూరు, పెద్దాపురం మండలం.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



ప్రమాదంలో గాయపడిన మహిళ

సామర్లకోట: స్థానిక కాకినాడ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయ సమీపంలో బుధవారం స్కూటీపై నుంచి జారి పడి ఒక మహిళ తీవ్రంగా గాయపడింది. కాకినాడ నుంచి స్కూటీపై మహిళ వస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముత్యాలమ్మ ఆలయ సమీపంలో రోడ్డు బురదమయంగా మారింది. దీంతో ఈ ప్రాంతంలో ప్రయాణించే వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అదే రోడ్డులో వెళుతున్న రంగరాయ మెడకల్ కళాశాల విద్యార్థులు స్కూటీపై జారిపడిన మహిళను గుర్తించి ప్రాథమిక చికిత్స చేశారు. విద్యార్థులు ఆమె స్కూటీపై ఆస్పత్రికి తీసుకువెళ్లారు.

దుకాణాల నుంచి మద్యం తరలింపు

పిఠాపురం: స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 17 ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మిగిలి ఉన్న మద్యాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం సామర్లకోటకు తరలించినట్లు పిఠాపురం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శివ రామ రాజు తెలిపారు. షాపుల్లో తనిఖీ చేసి నిల్వ ఉన్న మద్యం బాటిళ్లను డిపో మేనేజర్ ద్వారా కేటాయించబడిన లారీలో లోడింగ్ చేయించి ఎస్కార్ట్‌తో పంపించినట్లు వివరించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల గడువు ముగియడంతో మిగిలిఉన్న స్టాకు తరలించామన్నారు. కార్యక్రమంలో సంబధిత రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటెత్తిన మద్యం వ్యాపారులు

- నూతన మద్యం బ్రాండ్ల కొనుగోళ్లకు రంగం సిద్ధం
- ఐఎంఎఫ్‌ఎల్ డిపో వద్ద సందడి వాతావరణం
- కొత్త షాపులకు చేరుతున్న మద్యం
- కాకినాడ జిల్లాలో 155 షాపులకు సామర్లకోట నుంచే మద్యం చేరవేత



సామర్లకోట గొడౌన్‌లో మద్యం స్టాకు

సామర్లకోట: స్థానిక ఐఎంఎఫ్‌ఎల్ డిపో బుధవారం సందడి వాతావరణం నెలకొంది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావడంతో లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించిన విషయం విదితమే. దీంతో ఆయా ప్రాంతాల్లో షాపులను తెరచి మద్యం విక్రయం చేసుకోడానికి లాటరీలో షాపులు కైవసం చేసుకున్న వ్యాపారస్తులు సరకు కోసం సిద్ధమవుతున్నారు. ప్రతి మద్యం దుకాణం వద్ద రూ.20 లక్షల వరకు స్టాక్ ఉండాలనే నిబంధన ఉండటంతో ఆయా బ్రాండ్ల కోసం మద్యం షాపుల యజమానులు సామర్లకోట డిపో వద్దకు చేరుకున్నారు. కాకినాడ జిల్లాలో మద్యం షాపులకు సామర్లకోటలో ఉన్న ఐఎంఎఫ్‌ఎల్ డీపో నుంచి మద్యం సరఫరా చేయవలసి ఉంది. జిల్లా పరిధిలో ఏడు ఎక్సైజ్ సర్కిళ్లు ఉండగా 155 మద్యం షాపులు కేటాయించారు. కాకినాడ సౌత్, కాకినాడ నార్త్, పెద్దాపురం, పిఠాపురం, ప్రతిపాడు, తాళ్లరేవు, తుని ఎక్సైజ్ సర్కిళ్లకు సంబంధించి సామర్లకోట డిపో నుంచి మద్యం సరఫరా చేయడం జరుగుతుందని డిపో ఇన్‌చార్జి మేనేజరు సీహెచ్ రమణబాబు తెలిపారు. ఇప్పటికే షాపులను సిద్ధం చేసుకున్న వ్యాపారస్తులు డిపోకు వచ్చి సరకు తీసుకువెళ్లడానికి సమాయత్తం కావడంతో డిపోలోని ఎగుమతి, దిగుమతి కూలీలకు చేతి నిండా పని దొరికింది. బుధవారం ఉదయం 8 గంటల నుంచే సరకు అమ్మకాలు ప్రారంభించడంతో వ్యాపారస్తులు క్యూ కట్టారు. ప్రైవేటు మద్యం షాపులను దృష్టిలో ఉంచుకొని డిపోలో స్టాక్‌ను కావలసిన స్థాయిలో సిద్ధం చేశారు. మద్యం బ్రాండ్‌లకు చెందిన ఏజెంట్లు డిపో వద్దకు వచ్చి వారి వారి కంపెనీలకు సంబంధించిన బ్రాండ్‌లను కొనుగోలు చేయాలని ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు ఆయా బ్రాండ్లకు వచ్చే ఆఫర్లను వివరిస్తూ వ్యాపారస్తులను ఆకర్షిస్తున్నారు. కాగా తక్కువ ధరలకే మద్యం లభిస్తుందనే ప్రచారంలో నిజం లేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు.

మద్యం దుకాణం వద్దంటూ ఫ్లెక్సీ

బళ్ల మార్కెట్ సెంటర్‌లో మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీలు లేదని ఆల్ ఇండియా మాదిగ సంక్షేమ సమితి (ఎఐఎండీఎస్) పేరుతో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ మద్యం షాపుకు ఎదురుగా రామాలయం, సమీపంలోనే ఎలిమెంటరీ పాఠశాల, హైస్కూల్ ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంత ప్రజలు మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు.



మద్యం బ్రాండ్లకు ఆర్డరు ఇస్తున్న షాపుల యజమానులు

ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

స్థానిక జయలక్ష్మీ థియేటర్ రోడ్డులో మద్యం షాపు లేకుండా చూడాలని సత్యనారాయణపురంకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పకు ఫిర్యాదు చేశారు. సత్యనారాయణపురంకు వెళ్లే రెండు రోడ్లలో ఒక రోడ్డులో బార్, మరో రోడ్డులో మద్యం షాపు ఉంది. వాటిలో ఏదో ఒకటి మార్చు చేయాలని గత కొన్నేళ్లుగా ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మద్యం నూతన పాలసీ వచ్చిన సమయంలో సత్యనారాయణపురం ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆశించి నెల రోజులు ముందుగానే జయలక్ష్మీ థియేటర్ రోడ్డులో మద్యం షాపు ఏర్పాటు కాకుండా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఇంత వరకు దీనిపై ఎలాంటి చర్యలు లేవు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగుళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగుళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నైసెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నైసెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రగాచి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగుళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగుళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగుళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కొయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రుఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40
18189	టాటానగర్-ఎర్నాకులం	గురు,ఆది	22-33	22-35
12739	విశాఖ-సికింద్రాబాద్	ప్రతి రోజు	22-54	22-55

దళితపేటలో ఎరువుల పరిశ్రమ వద్దు



కమిషనర్ ఎదుట అభ్యంతరం వ్యక్తం చేస్తున్న దళిత నాయకులు

సామర్లకోట: దళితుల నివాస ప్రదేశంలో వ్యర్థాలతో తయారు చేసే ఎరువుల పరిశ్రమ నిర్మాణం చేయవద్దని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్యకు బుధవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. బ్రౌన్‌పేటలోని గణేష్ కాలనీ, యానాదుల కాలనీలకు చెందిన స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ వలన ఎటువంటి కాలుష్యం రాదని, ఎవరికి ఎటువంటి హాని ఉండదని ఆమె బదులివ్వడంతో ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిశ్రమను అగ్రవర్ణాల నివాసిత ప్రాంతాల్లో ఎందుకు నిర్మాణం చేయడం లేదని వారు కమిషనర్‌ను ప్రశ్నించారు. పట్టణానికి శివారులో తంబులోడి చెరువు వద్ద ఎకరం భూమి ఉన్నదని ఆ ప్రాంతంలో పరిశ్రమ నిర్మాణం చేసుకోవాలని జిల్లా మానవ హక్కుల సంఘ అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ కమిషనర్‌ను కోరారు. పెదపులి చెరువు, నీలమ్మచెరువు, కొట్లమ్మ చెరువు ప్రాంతాల్లోనూ ఈ పరిశ్రమ నిర్మాణానికి అనువైన స్థలాలు ఉన్నాయని వివరించారు. పట్టణానికి దూరంగా ప్రభుత్వ స్థలంలో కాలుష్య నివారణ సంస్థ అధికారుల అనుమతితో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. దీంతో మున్సిపాలిటీ తమ నిర్ణయాన్ని మార్చుకొనే వరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేస్తామని వారంతా హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

నేడే ప్రారంభం..!

పిఠాపురంలో మద్యం షాపుల నిర్వాహకుల వింత పోకడ

పిఠాపురం: నేడే ప్రారంభం రండి.. త్వరపడండి అంటూ పిఠాపురంలో వెలసిన ఫ్లెక్సీలు చూసి అదేదో షాపింగ్ మాల్, పాఠశాల ప్రారంభం అనుకుంటే పప్పులో కాలేసినట్టే. అది ఇటీవల ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రైవేటు మద్యం షాపుల నిర్వాహకులు చేసిన ప్రచారం. ఇది చూసి స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదేమి చోద్యం ప్రజలను అనారోగ్యానికి గురిచేసే మద్యం షాపుల ప్రారంభోత్సవాలకు కూడా ఇలా ప్రచారం చేస్తారా ? అంటు స్థానికులు మండిపడుతున్నాయి. మద్యం షాపుల నిర్వాహకుల అత్యుత్సాహాన్ని దుయ్యబడుతున్నారు.



పిఠాపురంలో మద్యం షాపు వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

బైకు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

సామర్లకోట: స్థానిక బ్రౌన్‌పేట సెంటర్‌లో బుధవారం సాయంత్రం కొందరు యువకులు మోటారు సైకిలుపై హల్‌చల్ చేస్తూ ఒక వృద్ధురాలిని ఢీకొట్టారు. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను ఆటోలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. యువకులు మద్యం సేవించి హల్‌చల్ చేయడంతోనే ఈ ఘటన జరిగిందని స్థానికులు చెబుతున్నారు.


చూసిన కనులకు వైభోగం

- వైభవంగా దేవీచౌక్ కనకదుర్గమ్మ ఊరేగింపు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



గోకవరంలో పూలరథంపై దేవీచౌక్ కనకదుర్గమ్మ ఊరేగింపు

గోకవరం: గ్రామంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలో కొలువైన కనకదుర్గమ్మ ఊరేగింపు బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. శరన్నవరాత్ర ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్నులపండువగా ఊరేగింపు నిర్వహించారు. పూలరథంపై అమ్మవారిని ఉంచి భక్తులు తాళ్లతో లాగారు. తీన్‌మార్, డీజే నృత్యాలు, కాంతారా డ్యాన్సులు, అమ్మవారి గరగలు, వివిధ దేవతల వేషధారణలు, బాణసంచా కాల్పుల నడుమ ఆద్యంతం వైభవంగా ఊరేగింపు సాగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గుర్రాలు చేసిన నృత్యాలు, బాణసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు గ్రామంలో ప్రధాన రహదారి గుండా తెల్లవారుజాము వరకు సాగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై పవన్‌కుమార్ భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన దేవతామూర్తుల వేషధారణ



ఊరేగింపులో చిన్నారుల కోలాటం ప్రదర్శన

సినిమాలు



పెద్దాపురం	
లలితా స్క్రీన్-1	దేవర
లలితా స్క్రీన్-2	సత్యం సుందరం
వీరభద్ర	దక్షిణ
శోభా	శ్వాగ్
సామర్లకోట	
అనుశ్రీ స్క్రీన్-1	దేవర
అనుశ్రీ స్క్రీన్-2	దేవర
విఘ్నేశ్వర	సత్యం సుందరం
పిఠాపురం	
అన్నపూర్ణ	శ్వాగ్
శ్రీపూర్ణ	దేవర
శ్రీసత్య	సత్యం సుందరం
శ్రీవెంకటేశ్వర	మిస్టర్ సెలబ్రిటీ
ఉప్పాడ	
శ్రీనివాస	మత్తు వదలరా 2